

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టూల్స్ ప్రోగ్రాం పై సర్టిఫికెట్ కోర్స్

కెరటం న్యూస్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధిర నందు  ఏం ఎస్ ఆఫీస్ టూల్స్ ప్రోగ్రాం పై సర్టిఫికెట్ కోర్స్ నిర్వహించడం జరిగింది ఈ సర్టిఫికెట్ కోర్స్ కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో మార్చి 1 తేది నుండి 21 వ తేది  వరకు నిర్వహించడం జరిగింది .గురువారం సర్టిఫికెట్ కోర్స్ ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ఏం పీ డీ వో మాధవరపు నాగేశ్వరరావు  హాజరు కావడం జరిగింది. ఈ సర్టిఫికెట్ కోర్స్ ఎంతో విజయవంతంగా నిర్వహించబడిందని విద్యార్థులు దీనివలన కంప్యూటర్ బేసిక్స్ పైన  అవగాహన కల్పించుకోగలిగారని కళాశాల ప్రిన్సిపల్  ఏ ఎల్ ఎన్ శాస్త్రి తెలపడం జరిగింది. కార్యక్రమం ముఖ్యఅతిథిగా హాజరైన మాధవరపు నాగేశ్వరావు ప్రసంగిస్తూ కళాశాల అభివృద్ధికి ఇప్పటివరకు తీసుకున్న కార్యక్రమాలు వివరిస్తూ పూర్వ విద్యార్థిగా కళాశాలకు మున్ముందు ఎంతో చేయూతనియడం జరుగుతుందని తెలియజేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ కే.రవి  ప్రసంగిస్తూ కళాశాలలో ఇలాంటి కార్యక్రమాలను మున్ముందు ఎక్కువగా నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.కార్యక్రమంలో అధ్యాపకులు జి. అరుణ, డా.పీ.సుజాత, డా.వీరన్న, ఎమ్.శ్రీనివాసరావు,అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.